క్లుప్తంగా

పుస్తకాల పంపిణీ

గుడిహత్నూర్: రూం టూ రీడ్ స్వచ్ఛంద సంస్థ అందించిన వికాసం పుస్తకాలను ఎంఈవో నారాయణ ఆయా పాఠశాలల హెచ్ఎంలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1వ, 2వ తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకు పుస్తకాలు ఎంతో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు దేవిదాస్, ఎస్.సంతోష్ కుమార్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఎల్.కేశవ్, రూం టూ రీడ్ సంస్థ ప్రతినిధి విజయ్, సీఆర్పీలు నాగోరావ్, సావింధర్, రమేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

నేరడిగొండ: ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని నేరడిగొండ కళాశాల లెక్చరర్లు కుంబాజీ సుభాష్, ఉపేందర్ రెడ్డి, ప్రవీణ్‌లు అన్నారు. గురువారం మండలంలోని కిష్టాపూర్‌లో నేరడిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు విద్యార్థులను ప్రతీరోజు కళాశాలకు పంపించాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు కరణ్ సింగ్, ప్రతా ప్, కిషన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజమే

నేరడిగొండ: ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమేనని ఎస్సై శ్రీకాంత్ అన్నారు. గురువారం నేరడిగొండ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తించి, ఆదిలాబాద్‌రూరల్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్తున్న ఏఎస్సై మారుతిని శాలువాతో సత్కరించారు. ఏఎస్సైగా మారుతి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిబ్బంది లోలపు రాజన్న, పండిత్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

నేరడిగొండ: పీఆర్టీయూ టీఎస్ సంఘం ప్రతీ ఉద్యోగికి అండగా ఉంటుందని ఆ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు వడూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు చేపట్టారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లవేళలా ముందుంటామన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వసతులు కల్పించాలి

ఆదిలాబాద్‌టౌన్: ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సిడాం సాయికుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో అరుణ్, సురేశ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన ఆదివాసీ నాయకులు

బోథ్: ఆదివాసీ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్శిటీలోని ఠాకూర్ ఆడిటోరియంలో నిర్వహించే కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఆదివాసీ నాయకులు తరలివెళ్లారు. మెస్రం భూమన్న, లాలూ, సార్‌మెడి లక్ష్మణ్, మారుతి, ఇస్రు, సీతారాం, జాకు, అమృత్ పాటిల్. గంగారాం, మాణిక్ రావ్, తులసీ రామ్ ఉన్నారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ

తలమడుగు: మండలంలోని ఉమ్రీ బాలికల ఆశ్రమ పాఠశాలను గురువారం జీసీడీవో మెస్రం ఛాయ తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలికలు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. అనంతరం పాఠశాల పరిసరాలు, వంటగది, పరిశీలించారు.

పల్లెల్లో స్వచ్ఛదనం.. పచ్చదనం

- గ్రామాల్లో మొక్కలు నాటిన అధికారులు
- ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు



ఇంద్రవెల్లి: మొక్కల వివరాలు తెలుసుకుంటున్న అదనపు పీడీ



నార్నూర్: మొక్కలు నాటుతున్న ఎంపీడీవో జవహర్



మొక్క నాటుతున్న జెడ్పీ సీఈవో కలిందిని

బోథ్: స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా పరిషత్ సీఈవో కలిందిని అన్నారు. గురువారం మండలంలో పర్యటించారు. వెంకటేశ్వర ఆలయంలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. పక్కనే ఉన్న టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో పండిస్తున్న ఆర్గానిక్ కూరగాయల సాగును పరిశీలించారు. మెడిసిన్ ప్లాంటును ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కిరణ్ కుమార్, ఎంపీడీవో జీవన్ రెడ్డి, గురుకుల బాలికల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, మాధవి, చక్రవర్తి, ఏపీవో జగ్దేరావ్ పాల్గొన్నారు.

తలమడుగు: మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంపై కళాజాత బృందం సభ్యులు పాటలు పాడుతూ గురువారం అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని పాటల ద్వారా వివరించారు. దేవాపూర్, బరంపూర్, రూయ్యడి, ఖోడద్, దేవపూర్ గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శేఖర్, ఎంపీవో సుధీర్ రెడ్డి, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని మండల ప్రత్యేకాధికారి పుల్లయ్య అన్నారు. గురువారం మండలంలోని అడేగామ(కె) గ్రామంలో స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈకార్యక్రమం ద్వారా పారిశుద్ధ్యం, మొక్కలపెంపకం, ఇతర సమస్యలు పరిష్కారం కానున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్, పంచాయతీ కార్యాదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్కనూ కాపాడాలని డీఆర్‌డీవో అదనపు పీడీ కుటుంబరావు అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండలంలోని హీరపూర్ గ్రామాలను సందర్శించి స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇప్పటి వరకు నాటిన మొక్కల వివరాలు, ఇంకా నాటాల్సిన మొక్కల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో జాదవ్ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్‌లు సంతోష్ జైస్వాల్, మహేందర్, గణేష్, రాజు పాల్గొన్నారు.

గుడిహత్నూర్: శ్రీరామ చరిత మానస్, హనుమాన్ చాలీసా రచించిన సంత్ శ్రీ గోస్వామి తులసీదాస్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 11న నిర్వహించనున్న వన మహోత్సవంలో భాగస్వాములు కావాలని సనాతన ధర్మ సేవా సమితి సభ్యులు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల్లో కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేశారు. మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని కోరారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, సనాతన ధర్మ సేవా సమితి సభ్యులు, పస్తాపురే బాలాజీ, శ్రీనివాస్, గిత్తే శంకర్, శ్రీరంగ్, నివర్తి, కుమార్, రాజేందర్, గజానంద్, సురేశ్ పాల్గొన్నారు.

నార్నూర్: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీవో జవహర్ అన్నారు. గురువారం మండలంలోని భీంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామస్తులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. మొక్కలతోనే మానవ మానుగడ సాధ్యమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జాదవ్ రేణుక దిలీప్, పంచాయతీ కార్యదర్శి ఆత్రం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్మికులు

కైలాస్‌నగర్: తమకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించడంతో పాటు జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామ పంచాయతీ కార్మికులు ఒకరోజు సమ్మె చేపట్టారు. గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బైటాయించి సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్మికుల వేతనాల కోసం ప్రభుత్వం రూ. 150 కోట్లను విడుదల చేసినప్పటికీ ఇప్పటి వరకు వారి ఖాతాలో పైసా జమ కాలేదన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అశన్న, గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాస్ సోనేరావు, వెంకట్రావు, ఇంద్రాజ్, అడెల్లు, అశోక్ పాల్గొన్నారు.

మహిళా రక్షణ చట్టాలపై అవగాహన

ఇంద్రవెల్లి: జిల్లా మహిళా సాధికారత కేంద్రం, సఖీ కేంద్రం, మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థినులకు, కుట్టు మిషన్ శిక్షణ, బ్యూటీషియన్ శిక్షణ కేంద్రంలోని మహిళలకు మహిళ రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. మిషన్ శక్తి పథకం, ప్రధాన మంత్రి జీవన జ్యోతి, సురక్ష భీమా యోజన పథకం, సుకన్య సమృద్ధి యోజన పథకం, లింగ నిర్ధారణ నిషేధ చట్టం, గృహహింస చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ యశోద, సఖీ కేంద్రం నిర్వాహకులు సరస్వతి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారం తిప్పికొట్టాలి

బోథ్: ప్రభుత్వంపై చేస్తున్న అతస్య ప్రచారాలను కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా తిప్పి కొట్టాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడె గజేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అశోక్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా సమన్వయకర్త బత్తుల రమేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, రాజు యాదవ్, చట్ల ఉమేష్, మహేందర్, నాగేందర్, భోజన్న, నారాయణ, గాజుల పోతన్న, రవికిరణ్ రెడ్డి, అబ్రార్, అరుణ్, షేక్ షాకీర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి శూన్యం..

తలమడుగు: బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ బోథ్ నియోజవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్, మాజీ జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఖోడద్ గ్రామంలో ఎస్సీ సంఘ భవనానికి భూమి పూజచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో కోట్లాది నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రఫుల్ రెడ్డి, సాకే ఆనంద్, లాస్మన్న, కమలాకర్, వెంకన్న యాదవ్, బాబు ఖాన్, వెంకట్ రెడ్డి, సుశీల్ రెడ్డి పాల్గొన్నారు.

వాహనాల వేలం

ఇచ్చోడ: మండల కేంద్రంలోని ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు గురువారం వేలం పాట నిర్వహించారు. నాలుగు వాహనాలకు వేలం వేయగా రూ 1,32,750 రుపాయల ఆదాయం ఎక్సైజ్ శాఖకు వచ్చినట్లు ఎక్సైజ్ సీఐ జుల్ఫికర్ అహ్మద్ తెలిపారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

ఇచ్చోడ: బాలింతలు ప్రతీ రోజు పౌష్టికాహారం తీసుకోవాలని ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సెకండ్ డాక్టర్ అలేఖ్య అన్నారు. గురువారం ఆరోగ్య కేంద్రంలో బాలింతలు, పిల్లలకు వైద్యపరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. కనీసం నాలుగుల నెలల పాటు క్రమం తప్పకుండా ప్రతీ రోజు ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు తీసుకోవాలన్నారు. మండల కేంద్రంలోని ఇస్లాంపూర కాలనీలో హెల్త్ అసిస్టెంట్లు రాథోడ్ కైలాస్, సూభాష్‌లు దోమల వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

ఉట్నూర్‌రూరల్: న్యాయవాదులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని ఉట్నూర్ జూనియర్‌సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బానోత్‌జగన్, ఉపాధ్యక్షుడు ధీరజ్‌గుప్తా డిమాండ్ చేశారు. ఇటీవల జనగామలో న్యాయవాద దంపతులపై పోలీసుల దౌర్జన్యానికి నిరసనగా గురువారం విధులు బహిష్కరించి, కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు బానోవత్ జైవంత్‌రావు, పవార్ వసంత్‌రావు, కుడిల్లి అశోక్, నాతరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఉట్నూర్‌రూరల్: ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. గురువారం మండలంలోని దంతన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారులతో కలిసి మొక్కలు నాటరు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

నేరడిగొండ: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వడూర్ గ్రామంలో మలేరియా, డెంగీ జ్వరాలు రాకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై వైద్య సిబ్బందితో అవగాహన కల్పించారు. ఏఎన్ఎంలు సంగీత, సౌందర్య, ఆశ కార్యకర్తలు సుజాత, పుష్ప పాల్గొన్నారు.

సిరికొండ: వ్యాధుల బారిన పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని డీఎల్‌పీవో ఫణిందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జ్వరాల సర్వేను పరిశీలించారు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీవో సంతోష్, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ గంగారాం, మహేశ్ పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలో పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై కళాజాత బృందం సభ్యులు అవగాహన కల్పించారు. పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

బోథ్: ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు బోథ్ మండల కేంద్రంలో ఇంటింటికీ తిరుగుతూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ర్యాపిడ్ సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ అనూష, ఆశ కార్యకర్త ప్రమీల, అంగన్‌వాడీ కార్యకర్త వత్సల, వసంత పాల్గొన్నారు.

తాంసి: పరిసరాల పరిశుభ్రతపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో మోహన్ రెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక బృందం సభ్యులు పచ్చదనంపై అవగాహన కల్పించారు.

సంక్షిప్త వార్తలు

వాటర్ ప్లాంట్ యజమానులతో సమావేశం

ఇచ్చోడ: వాటర్ ప్లాంట్ యజమానులతో గురువారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ జాదవ్ రామారావు సమావేశం నిర్వహించారు. వాటర్ ప్లాంట్ యజమానులు నాణ్యత ప్రమాణాలు పాటించడంలేదని వ్యక్తి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వాటర్ ప్లాంట్ యజమానులకు నోటీసులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

మాటిచ్చి.. నిలబెట్టుకున్నారు

బోథ్: ఇచ్చిన మాట ప్రకారం బుడగ జంగం కాలనీలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బోరు వేయించి మాట నిలబెట్టుకున్నారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. గురువారం నాయకులు బోరును ప్రారంభించారు. మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, ఎలుక రాజు, రమణ గౌడ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

జంతర్‌మంతర్ ధర్నాలో జిల్లా నాయకులు

కై లాస్‌నగర్: మత్స్యకారులకు కేంద్ర బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ ఆల్ ఇండియా ఫిషర్మెన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం న్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈధర్నాలో ఆదిలాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, జిల్లా పిషర్‌మెన్ అధ్యక్షుడు గుడిపెల్లి నగేశ్ పాల్గొన్నారు.

ఐఈఆర్పీ మృతి తీరని లోటు

ఆదిలాబాద్‌టౌన్: గాదిగూడ ఐఈఆర్పీ మమత మృతి తీరని లోటని సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పదాల రవీందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుండెపోటుతో మృతి చెందారని, ఆమెకు ఐదేళ్ల పసిబిడ్డ ఉందన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నార్నూర్: ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిని గురువారం ఆమె స్వగృహంలో మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మాన్కాపూర్ నుంచి నాగల్‌కొండ రోడ్డు, బాబేఝరి చిత్తగూడ రోడ్డు సమస్యను మండలఫ్యాక్స్ చైర్మన్ అడే సురేశ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. నాయకులు ఫెరోజ్‌ఖాన్, సుల్తాన్‌ఖాన్, పవార్ ఉత్తం, జుగ్నాక్ మానిక్‌రావు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలి

బేల: ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేకాధికారి మనోహర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రధాన వీధుల గుండా స్వచ్ఛదనం.. పచ్చదనంలో భాగంగా కేజీబీవీ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో మహేందర్‌కుమార్, తహసీల్దార్ సిడాం వామన్‌రావు, ఎంపీవో వినోద్‌కుమార్, వైద్యాధికారి వంశీకృష్ణ, నవీన పాల్గొన్నారు.

పేదలకు అండగా ఉంటా

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

బోథ్: బోథ్ నియోజకవర్గంలోని పేదలకు అండగా ఉంటానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. పేద కుటుంబాల్లో ఒకడిగా ఉంటూ సాయం చేస్తానన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన బోథ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. 28 మంది లబ్ధిదారులకు రూ.7,58,000ల విలువైన చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సంధ్యారాణి, నారాయణ రెడ్డి, తాహెర్ బిన్‌సలాం, మాజీ సర్పంచ్ సురేందర్, రఫీ, ఎలుక రాజు, ప్రవీణ్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫోన్ పెట్టు.. వీల్‌చైర్ పట్టు

- రిమ్స్‌లో సిబ్బంది తీరు
- అసహనం వ్యక్తం చేస్తున్న రోగులు



సెల్‌ఫోన్ పెడుతున్న రోగి బంధువులు

ఆదిలాబాద్‌టౌన్: కొంత మంది సిబ్బంది ఆగడాలతో రిమ్స్ ఆస్పత్రికి చెడ్డ పేరు వస్తోంది. అనారోగ్యంతో వచ్చిన వారి పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారు. గురువారం ఇలాంటి సంఘటనే చోటు చేసుకుంది. మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్న ఉట్నూర్ మండలం దంతన్‌పల్లికి చెందిన లక్ష్మణ్‌ను ఆయన కుటుంబసభ్యులు రిమ్స్‌కు తీసుకువచ్చారు. పేషెంట్‌కేర్ సదరు రోగిని వీల్‌చైర్‌పై ఆస్పత్రిలోనికి తీసుకెళ్లాల్సి ఉండగా.. అందుబాటులో లేరు. దీంతో రోగి కుటుంబీకులు స్టాఫ్ నర్సు వద్దకువెళ్లి వీల్‌చైర్ అడగగా.. సెల్‌ఫోన్‌ను ఇక్కడ పెట్టి వీల్‌చైర్ తీసుకెళ్లాలని సూచించారు. దీంతో వారు అవాక్కయ్యారు. పేషెంట్‌ను అడ్మిట్ చేసిన తర్వాత వీల్‌చైర్ తీసుకొచ్చి ఫోన్ తీసుకెళ్లాలని చెప్పడంతో వారు చెప్పిన విధంగా నడుచుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పేషెంట్‌కేర్‌లు అందుబాటులో ఉండేలా చూడాలని రోగుల బంధువులు కోరుతున్నారు.

నాగపంచమి వేడుకలకు సర్వం సిద్ధం



పంచమి వేడుకలకు సిద్ధమైన ఆలయం

నార్నూర్: మండలంలోని చోర్గావ్ గ్రామంలోని శ్రీమూర్తి రాములు శివాలయంలో నాగ పంచమి వేడుకలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు శ్రీ మూర్తి రాములు పీఠాధిపతి శ్రీశ్రీ శ్రీరామ్ మహరాజ్ అన్నారు. శుక్రవారం ఉదయం ఆలయంలో పూజలు ప్రారంభం అవుతాయన్నారు. మధ్యాహ్నం భోగ్ బండారో కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

యువత సహకరించాలి

ఇంద్రవెల్లి: మండలంలోని కేస్లాపూర్ నాగోబా ఆలయంలో శుక్రవారం నాగుల పంచమి పండుగను పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారని, యువత సహకరించాలని ఎస్సై దుబ్బక సునీల్ కోరారు. గురువారం మండలంలోని కేస్లాపూర్ నాగోబా ఆలయానికి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. యువకులతో చర్చించి నాగుల పంచమి పూజలతో పాటు నిర్వహించే క్రీడాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కేస్లాపూర్ మాజీ సర్పంచ్ మెస్రం నాగ్‌నాథ్, రాయిసిడాం భీంరావ్, దయాకర్ పాల్గొన్నారు.

జోగు రామన్న సోదరుడి మృతి

- దీపాయిగూడలో అంతిమ యాత్ర
- తరలివచ్చిన వివిధ పార్టీలు, సంఘాల నాయకులు



జోగు పోతారెడ్డి (ఫైల్)

జైనథ్: మాజీ మంత్రి జోగు రామన్న సోదరుడు జోగు పోతరెడ్డి గురువారం వేకువ జామున తనువు చాలించారు. మండలంలోని దీపాయిగూడలో కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటున్న ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అయితే మాజీ మంత్రి జోగు రామన్న హుటాహుటిన దీపాయిగూడకు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న వివిధ సంఘాలు, పార్టీల నాయకులు, అభిమానులు దీపాయిగూడ చేరుకొని జోగు రామనన్ను పరామర్శించారు. జోగు పోతారెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. మంత్రిని పరామర్శించిన వారి లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జా దవ్, జెడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, డీసీసీబీ డైరెక్టర్ అడ్డి భోజారెడ్డి, కాంగ్రెస్ ని యోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి తదితరులు ఉన్నారు.

‘పెద్దగూడ’ సమస్యలపై ఆరా

- వివరణ ఇవ్వాలని అధికారులకు జెడ్పీసీఈవో ఆదేశం

సాక్షి ఎఫెక్ట్..

బోథ్: మండలంలోని పెద్దగూడ గ్రామ సమస్యలపై సాక్షి దినపత్రికలో ‘సమస్యల్లో పెద్దగూడ’ శీర్షికన గురువారం ప్రచురితమైన కథనానికి జెడ్పీ సీఈవో కలిందిని స్పందించారు. పెద్దగూడ గ్రామ సమస్యలపై సంబంధిత అధికారులకు వివరణ ఇవ్వాలని ఆదేశించారు. గ్రామ సమీపంలో ఉన్న వాగుపై వంతెన నిర్మాణం, మిషన్ భగీరథ పైప్‌లైన్ లీక్, అంగన్‌వాడీ భవనం, ఐటీడీఏ పాఠశాల భవనంతో పాటు డ్రెయినేజీ నిర్మాణాలపై సీఈవో కలిందిని సంబంధిత అధికారులతో మాట్లాడారు. ప్రస్తుతం గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారించాలని ఆదేశించారు. గురువారం మిషన్ భగీరథ అధికారులు పైప్‌లైప్‌ను పరిశీలించారు. త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని ఎంపీడీవో జీవన్‌రెడ్డి తెలిపారు.

నిబంధనలకు తూట్లు..



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ కళాశాలకు చెందిన బస్సుల్లో విద్యార్థులు పరిమితికి మించి ప్రయాణం చేస్తున్నారు. మావలలో ఉండే కళాశాల నుంచి జిల్లాకేంద్రం వరకు వచ్చేందుకు బస్సులను ఏర్పాటు చేయగా.. ప్రయాణ సమయంలో నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. దీంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. గమనించిన ఏబీవీపీ నేతలు స్థానిక టూ టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదుట బస్సును ఆపి డ్రైవర్‌తో పాటు నిర్వాహకులను నిలదీశారు. చర్యలు తీసుకోవాల్సిన రవాణా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్